నెరవేరిన గిరిజనుల బీటీ కల

- రూ.2.10 కోట్లతో తూర్పుతండాకు బీటీ రోడ్డు ఏర్పాటు
- కాసర్లపహాడ్ చెరువు అలుగు వద్ద బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్న తండావాసులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామ పంచాయతీ ఆవాసం తూర్పుతండాకు బీటీ రోడ్డు నిర్మాణానికి ఎస్టీ ఎస్‌డీఎఫ్ ద్వారా రూ.2.10 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో కొమ్మాల పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి తండా వరకు 3 కిలోమీటర్ల రహదారిని వారం రోజుల కిందట బీటీగా మార్చారు. దీంతో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న గిరిజనుల బీటీ రోడ్డు కల నెరవేరింది.

బ్రిడ్జి నిర్మిస్తేనే రాకపోకలు..

తూర్పుతండాకు రోడ్డు బీటీ నిర్మాణం పూర్తవడంపై గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నా కాసర్లపహాడ్ చెరువు అలుగు వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. బ్రిడ్జి లేకుంటే వర్షాలు పడినప్పుడు వరద వల్ల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని గిరిజనులు తెలుపుతున్నారు. ఈ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత ఏఈ హరినాయక్‌ను ప్రశ్నించగా తండాకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టామని, చెరువు అలుగు వద్ద నీటి లెవల్ కొలత తీసుకున్నాక బ్రిడ్జి నిర్మాణం చేపడతామని తెలిపారు. త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని గిరిజనులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.



తూర్పుతండాకు కొత్తగా నిర్మించిన బీటీ రోడ్డు



బ్రిడ్జి నిర్మించాల్సిన ప్రదేశం

బ్రిడ్జి నిర్మించాలి



"వర్షాలు పడితే చెరువు అలుగుతో తండాకు రాకపోకలు నిలిచిపోతాయి. దీంతో గిరిజనులం ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డు నిర్మాణం చేపట్టాక బ్రిడ్జిని ఎందుకు నిర్మించడం లేదు. రోడ్డు వెంట ఎడ్జ్ నిర్మాణ పనులు సరిగాలేవు.

– ధరావత్ రమేష్, తండావాసి

బీటీ రోడ్డు ఏర్పాటు సంతోషకరం



"తూర్పుతండాకు బీటీరోడ్డు నిర్మించడం గిరిజనులకు సంతోషకరం. కానీ కాసర్లపహాడ్ చెరువు అలుగు వద్ద బ్రిడ్జి నిర్మిస్తేనే గిరిజనుల రాకపోకలకు ఇబ్బందులు ఉండవు. అలుగు వద్ద కల్వర్టు కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం.

– కెతావత్ సైదులు, విద్యార్థి

పేదల ఇంటి స్థలాలకు పట్టాలు ఇప్పించాలి

భానుపురి (సూర్యాపేట) : ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న పేదల ఇంటి స్థలాలకు పట్టాలు ఇప్పించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని పార్టీ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఐదేళ్లుగా కుడకుడ శివారులో సర్వేనంబర్ 126లోని ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని, అనేకసార్లు బీఆర్‌ఎస్ నాయకులు పోలీసులు, రెవెన్యూ అధికారుల అండదండలతో అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలంతా అక్కడే గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని, ప్రతి ఒక్కరికీ 126గజాల స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థికసాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, నాయకులు సూరం రేణుక, జయమ్మ, వాజిద్, సయ్యద్, పిడమర్తి లింగన్న, పద్మ, రాజేష్, నారాయణ, మోహన్, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.



రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు, ప్రజలు

కిరణ్‌కు మాజీ మంత్రి పరామర్శ

అర్వపల్లి : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గుడిసె కిరణ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో మంగళవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కిరణ్‌ను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకుడు గుడిపాటి నర్సయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు మేకల రాంబాబు, పులిచర్ల ప్రభాకర్, నోముల పుల్లయ్య, అమీనుద్దీన్, కుంభం సతీష్, ఈద కోటిప్రసాద్, తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

ప్రభుత్వ భూమికి బోర్డు ఏర్పాటు



బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ అధికారులు

ఆత్మకూర్(ఎస్) : మండలంలోని బొప్పారం గ్రామంలో గల 101 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిలో మంగళవారం మండల రెవెన్యూ అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. గ్రామంలోని 101 సర్వే నంబర్ భూమి ఆక్రమణకు గురవుతుండడంతో గ్రామంలో కొందరు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో భూమిని ఆక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ వినోద్‌కుమార్, ఆర్‌ఐ రమేష్, సర్వేయర్ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి తదతరులు ఉన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన వెంకట్



మాజీ సీఎం కేసీఆర్‌తో వెంకట్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు గంగాదరి వెంకట్ మంగళవారం ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన గ్రామం గురించి కేసీఆర్‌కు తెలియజేసినట్లు చెప్పారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు నాయకుల సన్మానం



తీన్మార్ మల్లన్నను కలిసి సన్మానిస్తున్న నాయకులు

నాగారం : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం మండలంలోని ఫణిగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిగిల్ల వీరమల్లు యాదవ్ మాట్లాడారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఫణిగిరి బౌద్ధక్షేత్రానికి సందర్శించాలని తీన్మార్ మల్లన్నను కోరినట్లు తెలిపారు. కలిసిన వారిలో పార్టీ నా యకులు పులిగిల్ల వీరమల్లుయాదవ్, ప్రొఫెస ర్ రాజయ్య, ఎస్ఆర్ఐ నాంచారయ్య, పర్వతం వెంకటేష్, వీరయ్య, మల్లేష్ ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



చైర్మన్‌గా ఎన్నికైన పున్నయ్య

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన కమిటీ ఎన్నికలను మంగళవా రం నిర్వహించారు. ఈ ఎన్నికలో చైర్మన్‌గా సంపత్ పున్నయ్య, డైరెక్టర్‌లుగా అక్కెనపల్లి సత్యనారాయణ, అక్కెనపల్లి శ్రీరాములు, మాగి లక్ష్మి ఎన్నికయ్యారు. అనంతరం చైర్మన్‌గా ఎన్ని కైన పున్నయ్యను పలువురు అభినందించారు. కార్యక్రమంలో పాల కేంద్రం కార్యదర్శి గొడిశాల యాగానందం, పాడి రైతులు పాల్గొన్నారు.

కార్గిల్ యుద్ధవీరుడు గోపయ్యచారి వర్ధంతి

ఆత్మకూర్(ఎస్): కార్గిల్ యుద్ధవీరుడు గోపయ్య చారి అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. గోపయ్యచారి 25వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని నెమ్మికల్లులో నిర్వహించిన సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి యువత గోపయ్యచారి త్యాగాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన దేశం కోస చేసిన త్యాగం ఎప్పటికీ మర్చిపోదన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐవీఓ జిల్లా అధ్యక్షులు జి.మధుసూదన్‌రావు, పోలోజు శారధ, ఉపేందర్‌రావు, మౌనిక, రమేష్, జి.లక్ష్మి, సంధ్యారాణి, కోటేశ్వరి పాల్గొన్నారు.

అంజమ్మ మృతికి నివాళి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బింగి లింగమల్లు తల్లి అంజమ్మ గుండెపోటుతో మంగళవారం మృతిచెందింది. దీంతో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి అంజమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మోరపాక సత్యం, నసీర్‌గౌడ్, సోమయ్య, కామిరెల్లి, కృష్ణమూర్తి ఉన్నారు.

పట్టణంలో గంజాయిని నిర్మూలించాలి

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



ఎస్‌ఐలకు సూచనలు చేస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేటటౌన్ : పట్టణంలో గంజాయి వినియోగించే వారిని గుర్తించాలని, వారికి కౌన్సెలింగ్ ఇచ్చి గంజాయిని నిర్మూలించాలని, అదే విధంగా అక్రమ కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, రాత్రి పూట ఆకతాయిల కదలికలను పూర్తిగా అరికట్టాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పట్టణ పోలీసులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి ఆయన మాట్లాడారు. పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు అమలు చేస్తూ నిత్యం తనిఖీలు నిర్వహించాలన్నారు. పట్టణ పరిధిలో సీసీకెమెరాల ఏర్పాటు పెంచి నేరాలకు అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలను కవర్ చేయాలన్నారు. కేసులు పెండింగ్ ఉండకుండా పనిచేయాలని, నైపుణ్యంతో కేసుల దర్యాప్తు చేయాలని సూచించారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని కోరారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలన్నారు. ఆయన వెంట డీఎస్పీ రవి, పట్టణ ఎస్‌ఐలు కుశలవ, లోకేష్, బాలకృష్ణ, మహేందర్, సిబ్బంది ఉన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలని డీఈఓకు వినతి

సూర్యాపేటటౌన్ : ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని, అధిక ధరలతో పాఠ్యపుస్తకాల అమ్మకాన్ని అరికట్టాలని డీఈఓకు పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీ విపరీతంగా పెరిగిపోయి విద్యార్థుల తల్లిదండ్రులకు మోయలేని భారంగా మారిందన్నారు. వెంటనే ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పోలెబోయిన కిరణ్, పుల్లూరి సింహాద్రి, రవి, పిడమర్తి భరత్, మున్నా అశోక్, బండి రవి, శ్రీను, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి నాయకులు

నిరుద్యోగులను ఆదుకోవాలి

సూర్యాపేటటౌన్ : 20వేల ఉద్యోగాలతో కూడిన మెగా డీఎస్సీని ప్రభుత్వం ప్రకటించి నిరుద్యోగులను ఆదుకోవాలని నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు చింత వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. నిరుద్యోగులకు ఆటంకంగా పరిణమించిన 46జీఓను రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో నిరుద్యోగులు కీలక భూమిక పోషించారని గుర్తుచేశారు. ఉపాధ్యాయ బదిలీల అనంతరం స్పష్టమైన ఖాళీలతో మెగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

బీటీరోడ్డు ధ్వంసం

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామ పంచాయతీ ఆవాసం తూర్పుతండాకు రూ.2.5కోట్లతో బీటీరోడ్డు నిర్మాణం చేపట్టి మూడు రోజులు తిరగక ముందే రహదారిపై ఇనుప చక్రాలు వెళ్లడంతో అప్పుడే దెబ్బతింటుంది. కొంతమంది ట్రాక్టర్ డ్రైవర్లు పొలాలు దున్నడానికి ట్రాక్టర్లకు ఇనుప చక్రాలు బిగించుకొని రోడ్డుపై వెళ్తుండడంతో బీటీ లేచిపోయి దెబ్బతింది. తండా గిరిజనుల ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా ఈ తండాకు బీటీ రోడ్డు నిర్మాణం జరిగింది. కాని ట్రాక్టర్ డ్రైవర్ల నిర్లక్ష్యంతో బీటీరోడ్లు దెబ్బతింటున్నాయి. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

సూర్యాపేట : మండల పరిధిలోని రత్నపురం గ్రామంలో మంగళవారం విద్యుదాఘాతంతో ఓ గేదె మృతి చెందింది. బాధితురాలు రాచకొండ సంధ్య తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే గేదెను మేత మేసేందుకు వదిలామని, మేత మేసిన అనంతరం గేదె రత్నపురం పల్లె చెరువులో నీళ్లు తాగుతుండగా విద్యుత్ సరఫరా అవుతున్న స్తంభానికి గేదె తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని బాధితురాలు తెలిపింది.

పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు



మరమ్మతులు చేపట్టిన పంచాయతీ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో పైప్‌లైన్ లీకేజీతో నీరు వృథా అవుతుండటంతో సోమవారం సాక్షి దినపత్రికలో 'పైప్‌లైన్ల లీకేజీతో వృథా అవుతున్న నీరు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. మంగళవారం కథనానికి గ్రామ ప్రత్యేక అధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంటనే స్పందించి గ్రామంలో పైప్‌లైన్ల లీకేజీల మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

30న సర్వసభ్య సమావేశం

నూతనకల్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 30న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆమె కోరారు. అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు.

నగదు గోల్‌మాల్‌పై విచారణ



విచారణ చేస్తున్న జిల్లా అధికారులు

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్ల గ్రామంలో వీఓఏ2 సంఘం బంధం ఆధ్వర్యంలో నగదు గోల్‌మాల్ జరిగినట్లు ఉన్నతాధికారుల దృష్టికి రావడంతో మంగళవారం డీపీఎం లక్ష్మీనారాయణ, ఆర్‌ఎం వేణుగోపాల్ గ్రామంలోని సంఘం బంధాల సమక్షంలో విచారణ చేపట్టారు. గోల్‌మాల్ చేసిన డబ్బులను నెలరోజుల్లో బ్యాంక్ వారికి అప్పజెప్పాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఎం మైసయ్య, సీసీ నాగార్జునరెడ్డి, రమేష్, మల్లేష్, మధుకర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉంటా : దామోదర్‌రెడ్డి

అర్వపల్లి: తాను పదవిలో ఉన్నా లేకున్నా తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి చెప్పారు. అర్వపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. తనపై అభిమానంతో ఎప్పుడూ అండగా నిలుస్తున్న తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఈ ప్రాంతానికి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో గోదావరి జలాలు తెచ్చి సస్యశ్యామలం చేశానన్నారు. జిల్లాలో ఎస్సారెస్పీ రెండోదశ కాలువల అభివృద్ధి, లైనింగ్ నిర్మాణ పనులు చేపట్టాలని ఇటీవల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిశానని, నిధులు మంజూరు చేస్తానని హామీఇచ్చారని తెలిపారు. సమావేశంలో గుడిపాటి నర్సయ్య, వి.పూర్ణచందర్‌రావ్, అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మోరపాక సత్యం, వేల్పుల రమేష్, శిగ నసీర్‌గౌడ్, నారగోని అంజయ్యగౌడ్,సుధాకర్‌రెడ్డి, మేకల రాంబాబు, పులిచర్ల ప్రభాకర్, డాక్టర్ లక్ష్మణ్, అమీనుద్దీన్, వల్లాల ఖాజ, కోటిప్రసాద్, రాజు, సంపత్, శ్రీను, దిర్శనపు యాదయ్య, నోముల పుల్లయ్య, చిప్పలపల్లి ఉపేందర్, కడారి సోమయ్య, రాంబాబు, సతీష్, మనోహర్, వేముల ఉపేందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

పంటల సాగుపై రైతులకు అవగాహన

నాగారం : వానాకాలంలో సాగు చేసే పంటలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఏడీఏ జగ్గు నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వర్ధమానుకోట రైతువేదికలో డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారు నిర్వహించిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షాకాలం సీజన్‌లో రైతులకు విత్తన కొరత లేకుండా నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలన్నారు. రైతులకు ఎరువుల, విత్తనాల కొనుగోలుపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. లైసెన్స్‌డ్ దుకాణాల్లోనే ఎరువులను, విత్తనాలను కొనగోలు చేయాలని రైతులను సూచించారు. కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువుల బిల్లులను, ఖాళీ సంచులను పంట కాలం పూర్తయ్యేవరకు జాగ్రత్తగా ఉంచాలన్నారు. అనంతరం రైతులకు పంట సాగుపై, పంటలల్లో వచ్చే చీడపీడలు, తెగుళ్ల నుంచి పంటలను కాపాడుకునే విధానం, అధిక దిగుబడులు సాధించే తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఆయా మండలాల వ్యవసాయశాఖ అధికారులు పెండోట గణేష్, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, మురళీ, వికాస్‌పాటిల్, ఏఈఓలు రమ్యతేజ, సాయిరాజ్, రైతులు పానుగంటి నర్సింహారెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రైతునేస్తం కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు, రైతులు

సమస్యల పరిష్కారానికి మంత్రిని కలిసిన గ్రామస్తులు



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గ్రామస్తులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని తాటిపాముల గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వంత గ్రామం కావడంతో ఆయనకు గ్రామంలోని సమస్యలను వివరించినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా గ్రామం సమస్య పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. కొందూరుకు వెళ్లే వాగుపై బ్రిడ్జి నిర్మాణం, బిక్కేరువాగుపై చెక్ డ్యాం, పాఠశాలకు అదనపు గదులు, గ్రామంలో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వారిలో కాంగ్రెస్ నాయకులు ఎర్ర యాదగిరి, బోయినపల్లి కిషన్, నాయిని అంజయ్య, పయ్యంల రమేష్, చెరుకు సోమయ్య, కె.మల్లేష్ ఉన్నారు.

తాగునీటి కోసం గ్రామస్తుల ఆందోళన

ఆత్మకూర్(ఎస్) : రోజుల తరబడి తాగునీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదంటూ మంగళవారం మండల కేంద్రంలోని మసీదు బజారులోని మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో పాటు అందుబాటులో చేతిపంపులు కూడా లేవని, నీటికోసం తీవ్ర అవస్థలు పడాల్సివస్తుందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తాగునీరు అందించాలని కోరారు.



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



ఆత్మకూర్(ఎస్) : ఆర్థికసాయం అందిస్తున్న స్నేహితులు

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్లు గ్రామానికి చెందిన బీరవెళ్లి శ్యాంసుందర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్యాంసుందర్‌రెడ్డి మరణంతో అతడి పిల్లల చదువులకు ఇబ్బంది లేకుండా ఉండాలని తోటి మిత్రులు మంగళవారం శ్యాంసుందర్‌రెడ్డి కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపగాని సత్యం, వీరబోయిన వెంకన్న, బీరవెళ్లి వెంకటరెడ్డి, మారేపల్లి జగన్, రేపాకుల వెంకటరెడ్డి, బుడిగ సైదులు, పేర్ల సైదులు, ఎడవెల్లి మధు, నారగోని రాములు తదితరులు ఉన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఈర్లాల ఎల్లేష్ భార్య ఈర్లాల నాగమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామానికి చెందిన ఎల్లేష్ చిన్ననాటి స్నేహితులు మంగళవారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అంజి, రవి, కిరణ్, నాగరాజు, నరేష్ తదితరులు ఉన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన నిరుపేద మాచర్ల చంద్రమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. ఆమె భర్త కూడా గతంలోనే మృతి చెందారు. దీంతో దహన సంస్కారాల కోసం సీతారాంపురం గ్రామానికి చెందిన ఓర్సు సైదులు రూ.5వేల ఆర్థికసాయాన్ని ఆమె బంధువులకు అందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బందెల అర్వపల్లి, ఇటికాల సాయిలు, చెరుకు శోభన్, ఇటికాల అంజయ్య, మల్లయ్య, అంతయ్య తదితరులు ఉన్నారు.



మద్దిరాల : ఆర్థికసాయం అందజేస్తున్న చిన్ననాటి స్నేహితులు

'సికిల్‌సెల్ ఎనిమియా'పై అవగాహన సదస్సు



ఆత్మకూర్(ఎస్) : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి

ఆత్మకూర్(ఎస్) : సికిల్‌సెల్ ఎనిమియాను నిర్మూలించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మండల ఇన్‌చార్జ్ వైద్యాధికారి వీరేంద్రనాథ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నెమ్మికల్లు ఎస్టీ హాస్టల్‌లో సికిల్‌సెల్ ఎనిమియాపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ వ్యాధి సోకిన వారు రక్తహీనతకు గురవుతారని, జన్యుసంబంధ మార్పుల ద్వారా ఏర్పడే సికిల్‌సెల్ ఎనిమియాపై ప్రతిఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ రేవతి, సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ రంగమ్మ, ఏఎన్‌ఎం ధనమ్మ, పూలమ్మ, కొండ్ల శ్రీనివాస్, ఆశకార్యకర్తలు, విద్యార్థులు ఉన్నారు.



తిరుమలగిరిలో మాట్లాడుతున్న వైద్యాధికారి వందన

విద్యార్థులకు రక్త పరీక్షలు

తిరుమలగిరి (తుంగతుర్తి) : సికిల్‌సెల్ ఎనిమియా దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గిరిజన విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మల్లెల వందన మాట్లాడారు. ఎక్కువగా గిరిజనులలో వంశ పారంపర్యంగా ప్రతి నలుగురిలో ఈ లక్షణాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, తల్లిదండ్రుల జన్యుమార్పిడి వల్ల సికిల్‌సెల్ ఎనీమియా ఎర్రరక్త కణాలు ఏర్పడతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపాకుమారి, నర్సింహారెడ్డి, రమాదేవి, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

పెన్‌పహాడ్ : మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని ఏపీఎం అజయ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహిళా సమాఖ్య జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో 29 సంఘబంధాలు ఉండగా 23 సంఘబంధాలు లాభాల్లో ఉన్నాయన్నారు. 10సంఘ బంధాలలో స్త్రీనిధి రుణాలు తీసుకొని రూ.2కోట్ల 60లక్షలు మొండి బకాయిలు ఉన్నాయని, స్త్రీనిధి రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకొని చెల్లించకపోతే బాధ్యులపై చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఉట్కూరి మంజుల, కార్యదర్శి నాగమణి, కోశాధికారి ఉపేంద్ర, స్త్రీనిధి మేనేజర్ జ్యోతి, సీబీఓ ఆడిటర్ మల్లేష్, సంఘబంధాల అధ్యక్షురాళ్లు, వీఓఏలు ఉన్నారు.



మాట్లాడుతున్న ఏపీఎం అజయ్‌నాయక్

పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్‌గా ఉపేందర్

శాలిగౌరారం: మండలంలోని వల్లాల గ్రామంలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో ఖాళీగా ఉన్న మూడు డైరెక్టర్ స్థానాలకు మంగళవారం ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు పెరుమాండ్ల సైదమ్మ, జాల మహేశ్వరి రెండు డైరెక్టర్ స్థానాలలో విజయం సాధించగా మరో డైరెక్టర్ స్థానంలో బీఆర్‌ఎస్ మద్దతుతో బీజేపీ సానుభూతిపరుడు జాల లింగయ్య విజయం సాధించారు. మొత్తం 10 మంది డైరెక్టర్లు కలిగిన సంఘంలో నూతన అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుడు జాల ఉపేందర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మాదగోని కవితరామలింగయ్య, మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్, జంగిలి మారయ్య, పెరుమాండ్ల నరేశ్, భిక్షం, నాగరాజు, సైదులు, శంభురెడ్డి, నర్సింహ, శంభయ్య, జలంధర్‌రెడ్డి, సాయి, రమేశ్, శ్రీకాంత్, ఆంజనేయులు, మల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, వెంకన్న, యాదయ్య, గఫార్ తదితరులు పాల్గొన్నారు.